ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# విజన్



## నూతన సంవత్సర శుభాకాంక్షలు

## నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరిస్తున్న 'విజన్'

"సాహసంతో కలలు కను కష్టపడి సాధించు"

### ఉపోద్ఘాతం

- పట్టుదలతో కృషిచేస్తే ఎవరైనా అభివృద్ధి సాధిస్తారు. దేశమైనా మంచి ఫలితాలను సాధిస్తుంది.
- మనకన్నా చిన్న దేశాలు ఆర్థికంగా స్వావలంబన సాధించినది ఈ సిద్ధాంతంలోనే.
- సింగపూర్, మలేషియా, కొరియా లాంటి చిన్న దేశాలు నేడు అభివృద్ధి చెందిన దేశాలుగా మారడం వెనుక ఒక పట్టుదల, ఒక కృషితో బాటు ఒక విజన్ కనిపిస్తుంది.
- మంచి నాయకత్వం మంచి విజన్‌తో ముందు చూపు దీనికి ఉపకరిస్తాయి.

### ప్రధాన ఇతివృత్తం

- భారతదేశం పేద దేశం కాదు. అపారమైన సహజ వనరులు, ఎంతో శక్తి సామర్థ్యాలు గల మానవ వనరులు ఉన్నాయి.
- అయితే ఆలోచనా విధానంలో పేదరికం ఉంది. అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో పేదరికం ఉంది.
- దీన్ని సరి చేసుకుంటే, మనం ఈ భావనను విడనాడితే మనం చూస్తుండగానే భారతదేశం ఒక సూపర్ పవర్‌గా అవతరిస్తోంది.
- ఇండియా దీన్ని సాధించగలదు.
- ఆంధ్రప్రదేశ్ దీన్ని సాధించడమే కాకుండా దీనికి మార్గదర్శకం చేయగలదు.

## అభివృద్ధి

- అమెరికా దేశం అభివృద్ధి చెందడానికి ఒకటిన్నర శతాబ్ద కాలం పట్టగా తూర్పు ఆసియా దేశాలైన దక్షిణ కొరియా, థైవాన్, మలేషియా, సింగపూర్ లాంటి దేశాలు అభివృద్ధి చెందడానికి కేవలం 30 సంవత్సరాలు మాత్రమే పట్టింది.
- అందుబాటులో ఉన్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలను ఆలంబనగా చేసుకుని ఇండియా 15 సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి చెందగలదు.

### .... అవిగో సూచనలు

- అందరికన్నా ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1998లోనే తన విజన్ 2020 డాక్యుమెంట్‌ను రూపొందించుకుంది.
- ఆ తర్వాత 2002 సంవత్సరంలో కేంద్ర ప్రణాళికా సంఘం "ఇండియా విజన్ 2020" డాక్యుమెంట్‌ను రూపొందించింది.
- భారత రాష్ట్రపతి, భారత ప్రధాని దేశ విజన్‌పై ఇప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.
- 'ఇండియా విజన్' ఇప్పుడు విస్తృతత్వాన్ని పొందింది.

## 2020 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

"పేదరికం నుంచి విముక్తి, వ్యాపార వాణిజ్యాలలో మహత్తర శక్తి, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి, అందరికీ విద్య, ఆరోగ్యం 2020 నాటికి లేదా అంతకు ముందుగానే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించడం ఒక కల కాదు. చాలా మంది భారతీయుల మనసుల్లో మాత్రమే మెదిలే విజన్ కూడా కాదు. అది మనమంతా కలిసి స్వీకరించి విజయం సాధించాల్సిన ఒక మహత్కార్యం".

- డాక్టర్ అబ్దుల్ కలామ్, భారత రాష్ట్రపతి.




'విజన్'

## గోల్డ్‌మెన్ సాషే

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై రానున్న 50 సంవత్సరాలలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా ఆర్థిక వ్యవస్థలు ఎంతో ప్రభావం చూపిస్తాయని గోల్డ్‌మెన్ సాష్ నివేదికలో పేర్కొన్నారు.
- 2032 నాటికి ఇండియా జి.డి.పి. (దేశీయోత్పత్తులు) జపాన్ జి.డి.పి.ని దాటుతుందని కూడా అంచనా ఉంది.
- 2050 నాటికి ఇండియా ప్రస్తుత తలసరి ఆదాయం (డాలర్ విలువతో) కన్నా 35 శాతం ఎక్కువ పెరుగుదల సాధించే అవకాశం ఉంది.


### నాయకత్వం వల్లే ఈ మార్పు సాధ్యం

- సరైన నాయకత్వం వల్ల మార్పు సాధ్యమౌతుంది.







◆ అభివృద్ధిలో చైనాకు, ఇండియాకు ఉన్న తేడాను వివరించేందుకు చైనాను డ్రాగన్‌తోనూ ఇండియాను ఏనుగుతోనూ పోలుస్తారు.











◆ వితర దేశాల వివరాలను చూస్తే










## ప్రపంచంలో పోటీతత్వం

- ఈ పోటీ ప్రపంచంలో మనం మనగలగాలంటే సంస్కరణలు ఎంతో ముఖ్యం.
- ప్రజాస్వామ్య దేశాలు, కమ్యూనిస్టు దేశాలు కూడా సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తున్నాయి.
- అందువల్లే మిగిలిన అన్ని దేశాలకు కూడా ఇప్పుడు సంస్కరణలు ఎంతో ముఖ్యమయ్యాయి.

**భారత్ అద్భుత ప్రగతి**

- సంస్కరణలు ప్రారంభించిన అనంతరం ఇండియా అద్భుతమైన ప్రగతి సాధిస్తోంది.



## భారత్ - అద్భుత ప్రగతి

- టెలికాం రంగంలో విప్లవం
- క్లోజ్‌డ్ యూజర్ గ్రూప్‌లో నెలకు రూ.350లు చెల్లిస్తే నిరంతరాయంగా మాట్లాడుకునే సౌకర్యం. స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు రూ. 54,000 కోట్లు
- ఖర్చుతో 14,850 కి.మీ

## పోటీతత్వం - భారత్ స్థానం

- ఫిన్‌ల్యాండ్ - 1
- అమెరికా - 2
- స్వీడన్ - 3
- సింగపూర్ - 6
- కొరియా - 18
- మలేషియా - 29
- చైనా - 44
- భారత్ - 56

ఆధారం : 2003-04లో 102 దేశాల్లో సర్వే జరిపిన గ్లోబల్ కాంపిటేటివ్ రిపోర్ట్





## అవినీతిలో భారత్ స్థానం

- ఫిన్‌ల్యాండ్ - 1
- న్యూజిల్యాండ్ - 2
- సింగపూర్ - 5
- డెన్మార్క్ - 2
- ఐస్‌ల్యాండ్ - 4
- స్వీడన్ - 5
- భారత్ - 71

ఆధారం : కరప్షన్ ఇండెక్స్ 2002 : అంతర్జాతీయంగా 91 దేశాల్లో పారదర్శకత - పరిశీలన

## చైనా సామెత


చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ఒక కొవ్వొత్తి వెలిగించడం మేలు

## సుపరిపాలనే మంచి రాజకీయం

- మంచి పరిపాలన అందించడానికి మంచి రాజకీయ వ్యవస్థ అవసరం. అందుకోసం స్పష్టమైన విజన్ మరెంతో అవసరం.
- ముందుగా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల నుంచి విజయగాధలను ఎంపిక చేసుకొని వాటిని అధ్యయనం చేయాల్సి వుంది.
- ఈ విజయ గాధలను అధ్యయనం చేసి వాటిని అమలు చెయ్యడం ద్వారా దారిద్ర్య నిర్మూలన, పౌరుల జీవన ప్రమాణాల మెరుగుదల సాధించడం ద్వారా ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉంది.
- అందుకే మంచి రాజకీయాలు సుపరిపాలన అందించడానికి ఎంతో అవసరం.

## సుపరిపాలనపై అంతర్ రాష్ట్ర మండలి ఉప సంఘం

- ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న సుపరిపాలన మోడల్ అందరికీ ఆదర్శప్రాయమైంది.
- ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుపుతున్న సుపరిపాలన వ్యవస్థ ఇప్పుడు జాతీయ ఎజెండాగా మారింది.
- కాశ్మీర్‌లో జరిగిన అంతర్ రాష్ట్ర మండలి (ముఖ్యమంత్రుల సమావేశం)లో ఈ అంశంపై ఒక ప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది.









- దాంతో ఈ అంశాన్ని అన్ని రాష్ట్రాలలో అమలు జరిపే విధంగా ఒక ఉప సంఘాన్ని నియమించడం జరిగింది.


## రాష్ట్ర విజన్ డాక్యుమెంటు

- రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకొని అమలు చేస్తున్నది.
- విజన్ రూపొందించుకున్న మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ వినుతికెక్కింది.




## జనాభా అదుపు

- మనదేశం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు మూల కారణం జనాభా పెరుగుదల.
- జనాభా పెరుగుదల అదుపులో ఉంటే సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా దక్కి సమాజం అభివృద్ధి చెందుతుంది.
- అందుకే ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరుగుదలను ముందుగా అదుపు చెయ్యడం జరిగింది.




## జన బాహుళ్యంలో మార్పులు

- జనాభా పెరుగుదలను అరికట్టడంతో బాటు జన బాహుళ్యంలో చోటు చేసుకుంటున్న మార్పులు కూడా గమనించాల్సి ఉంటుంది.
- పశ్చిమ దేశాల్లో వృద్ధాప్యం, అంటే వృద్ధుల సంఖ్య అధికంగా ఉంది.
- ఇండియాలో మాత్రం యువత ఎక్కువగా ఉంది.
- ఇదే మన బలం కావాలి.
- వీరందరికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించు కోవాల్సి ఉంది.

## విద్య


- 21వ శతాబ్దం 'విజ్ఞాన శతాబ్దం'
- విద్య అనేది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా నెలకొని వున్న పోటీతత్వంలో కీలకమైన అంశం.
- అంతే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించడానికి విద్య ఎంతో అవసరం.
- విద్య అంటే కొద్దికాలం చదివి ఆపేయటం కాకుండా జీవితాంతం కొత్త విషయాలు నేర్చుకునేదిగా ఉండాలి.





## అక్షరాస్యత

- ఈ లక్ష్యం ముందుంచుకోవడం వల్లే ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో అద్భుతమైన ప్రగతి సాధిస్తున్నది.
- 2006 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యం దిశగా పురోగతి సాధించడం జరుగుతోంది.




## పాఠశాల విద్యపై విజన్

- అక్షరాస్యతకు బలమైన పునాది ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నది.
- 5 నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరూ స్కూళ్లకు వెళ్లే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది.
- స్కూలుకు వెళ్లాల్సిన వయసు పిల్లలు పనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.
- పాఠశాల విద్యపై విజన్‌లో మరో ముఖ్యాంశం
  - పాఠ్యాంశాలు
  - క్లాస్ రూంలు.

- తరగతి గదులు విద్యార్థిలను ఆహ్వానించ తగినవిగా, వారి అభిరుచిని పెంచేవిగా ఉండాలి.
- వృత్తి నైపుణ్యతపై అవగాహన, శిక్షణనివ్వడం మరికొన్ని ముఖ్యాంశాలు.
- విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ తీసుకోవడం ఇంకో ముఖ్యమైన అంశం.

## అందుబాటులో విద్యాలయాలు

- రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో విద్యాలయాలను అందరికీ అందుబాటులో ఉంచడం అనేది ప్రస్తుత వ్యూహంగా అమలుజరుగుతున్నది.
- విద్యాలయాలు అంటే ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరిగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు.
- ఈ అంచనా ప్రకారమే విద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్లే రాష్ట్రంలో విద్యాలయాల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది.

**విద్యా సంస్థల ప్రగతి**

| | 1996 వరకు | 2003 నాటికి |
|---|---|---|
| పాఠశాలలు | 64,319 | 91,042 |
| ఇంజనీరింగ్ | 36 | 225 |
| మెడికల్ | 10 | 27 |
| ఎం.సి.ఎ. | 99 | 272 |
| ఎం.బి.ఎ. | 61 | 209 |
| బి.ఇ.డి. | 48 | 275 |
| జూనియర్ కాలేజీలు | 1500 | 3104 |
| డిగ్రీ | 794 | 1295 |

## ఉపకార వేతనాలు

- పెరుగుతున్న విద్యాలయాలలో అందరికీ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.
- అందుకే ఎస్.సి., ఎస్.టి., బి.సి. పిల్లలకు స్కాలర్‌షిప్‌లుగా ఏటా రూ.193 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది.
- రాష్ట్రంలో ప్రస్తుతం 500 ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటై ఉన్నాయి.







## ఉన్నత విద్యా రంగం భవిష్యత్తు

- సమున్నత లక్ష్యాలతో ప్రారంభించిన ఈ మహత్తర కార్యక్రమానికి దేదీప్యమానమైన భవిష్యత్తు ఉంది.
- అందుకు సూచికగా ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను రాష్ట్రానికి వచ్చేలా చేయడం జరిగింది.

  ఉదా : ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, కెల్లోగ్, వార్టన్, లండన్ బిజినెస్ స్కూలు, ట్రిబుల్ ఐటి., కార్నేజిమిలన్ యూనివర్సిటీ.



### ఉపాధికి అనుగుణంగా విద్య

- ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యా రంగాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.
- అందువల్లే విద్యా రంగానికి, పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేయడం జరిగింది.
- బి.పి.ఓ., ఫైనాన్స్, ఇన్సూరెన్సు, సాఫ్ట్ స్కిల్స్, ఇంగ్లీషు భాష మాట్లాడటం లాంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది.
- టెక్నాలజీకి వర్చువల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

### వృత్తి విద్య

- మనదేశంలో 20-24 సంవత్సరాల మధ్య వయసు గల 5 శాతం మంది వృత్తి విద్యను అభ్యసించిన వారు ఉన్నారు.
- అదే మెక్సికోలో 28 శాతం.
- దక్షిణ కొరియాలో 96 శాతం ఉన్నారు.
- అంటే మనం ఎంత వెనుకబడి ఉన్నామో ఆలోచించండి.

### క్రీడలు

- క్రీడల వల్ల ఆరోగ్యం అభివృద్ధి చెందుతుంది. శరీరానికి మనస్సుకు మధ్య సమతూకం పెరుగుతుంది.
- అందుకే క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంది.
- యువతలో క్రీడాస్ఫూర్తి రగిలించేందుకు
  - నేషనల్ గేమ్స్
  - ఆఫ్రో ఏషియన్ గేమ్స్
  - కామన్‌వెల్త్ గేమ్స్
  - ఐ.ఎం.జి. సంస్థ ఏర్పాటు తదితర చర్యలు తీసుకోవడం జరిగింది.





**ఆరోగ్య సూచికలు**

| ఆరోగ్య సూచికలు | 1991 | ప్రస్తుత స్థితి | 2020 లక్ష్యం |
|---|---|---|---|
| శిశు మరణాల రేటు, 2001 | 76 | 66.4 | 20 |
| ప్రసూతి మరణాల రేటు, 1998 | 2.56 | 1.59 | 0.5 |
| జీవిత కాలం (పురుషులు) | 60.3 | 62.79 | 68.1 |
| జీవిత కాలం (స్త్రీలు) | 62.8 | 65 | 70.6 |
| జనాభా పెరుగుదల | 2.1 | 1.3 | 0.8 |

### భవిష్యత్తులో ఆరోగ్యం


- నూటికి నూరు శాతం అంటువ్యాధుల నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం.
- అంతేకాకుండా, వైద్యసేవలు అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం మరో ప్రధానమైన అంశం.
- వైద్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ముందు జాగ్రత్తలు తీసుకోవడం, నివారణ చర్యలు తీసుకోవడం.
- అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను టెలీ మెడిసిన్ ద్వారా అనుసంధానించడం.
- మందులను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా సేకరించడం.
- పేదలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు లాంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం.
- సుశిక్షితులైన ఆరోగ్య నిపుణులను ఏర్పాటు చేసుకోవడం ప్రభుత్వం ముందున్న లక్ష్యాలు.

## పేదరికం

"పేదరికం అత్యంత నికృష్టమైన హింస"

- మహాత్మాగాంధీ.

- పేదరికం నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.
- అందుకే ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం తగ్గిపోతున్నది.
- రాష్ట్రంలో 15.42% కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి.
  - 1999-2000 లెక్కల ప్రకారం గ్రామీణ పేదరికం 10.5%, పట్టణ పేదరికం 27.2%
  - అదే జాతీయస్థాయిలో గ్రామీణ పేదరికం 26.8%, పట్టణ పేదరికం 24.1%.
- సుమారుగా రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) ఉన్నాయి.








## కోటి మందికి పైగా ప్రయోజనాలు

- పేదరికం నిర్మూలనలో భాగంగా పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యడం జరుగుతోంది.
- **దేశంలో ఎక్కడా లేని విధంగా కోటిమందికి పైగా ప్రయోజనం కల్పించేందుకు**
  - 35 లక్షల తెల్లరేషన్ కార్డులు, 7 లక్షల గులాబి రేషన్ కార్డులు.
  - స్వయం ఉపాధి (రూ.2916 కోట్లు, 24.9 లక్షల లాభితులు)
  - ఇళ్ల నిర్మాణం (రూ.2146 కోట్లు, 7.9 లక్షల కుటుంబాలు)
  - ఇళ్ల పట్టాలు (రూ.250 కోట్లు, 10 లక్షల లాభితులు)
  - వ్యక్తిగత మరుగుదొడ్లు (రూ.148 కోట్లు, 37.5 లక్షల లాభితులు)
  - బి.సి. ప్యాకేజి (రూ.430 కోట్లు, 15.85 లక్షల లాభితులు)
  - ఎస్.సి.లకు రూ.366 కోట్లు
  - గిరిజనులకు రూ.282 కోట్లు
  - మైనారిటీలకు రూ.38.73 కోట్లు
  - రైతులకు రూ.600 కోట్లు సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరిగింది.

## పేదరికం నిర్మూలనే లక్ష్యం - మా ప్రతిజ్ఞ

- **రానున్న 5 సంవత్సరాలలో బి.పి.ఎల్. కుటుంబాల సంఖ్య తగ్గించడం.**
- నిధుల సేకరణ
  - డి.ఎఫ్.ఐ.డి.
  - వెలుగు (ప్రపంచ బ్యాంకు)
  - **రాష్ట్ర/కేంద్ర సహాయం**
  - **ఆర్థిక సంస్థలు**

## సంక్షేమంపై విజన్

- సమసమాజ స్థాపన ముఖ్యోద్దేశంగా ప్రభుత్వం పని చేస్తున్నది.
- సాంప్రదాయక వ్యవస్థలో అట్టడుగున వున్న వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించడం లక్ష్యం.
- బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాస్వామ్యయుత విధానాలు
- బలహీన వర్గాల సముద్ధరణకు బహుముఖ వ్యూహం.

## గృహ నిర్మాణం


- బలహీన వర్గాల గృహ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.
- గ్రామీణ ప్రాంతాలలో 11% వరకు ఇళ్ల కొరత వుందని అంచనా. అంటే 27 లక్షల ఇళ్లు అవసరం అవుతాయి.
- పట్టణ ప్రాంతాలలో 23% వరకు ఇళ్ల కొరత వుందని అంచనా. అంటే 15 లక్షల ఇళ్లు అవసరం అవుతాయి.

## గృహ నిర్మాణంపై విజన్

- రానున్న 5 సంవత్సరాలలో 30 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వ లక్ష్యం.
- అదేవిధంగా 7 ఏళ్ళలో 42 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు.
- దీనికోసం నూతన విధానాలు అమలు చేయాల్సి ఉంటుంది.
- అందుకోసం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు.
- ప్రయివేటు భాగస్వామ్యంతో దీనిని చేపట్టడం జరుగుతుంది.








| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ (లక్షల ఇళ్లు) | అఖిల భారత స్థాయి శాతం |
|---|---|---|
| 2002-03 | 3.31 | 52 |
| 2003-04 | 2.06 | 49 |
| (2003 నవంబరు వరకు) | | |
| మొత్తం | 45.53 | 40 |



## మహిళలు

- రాష్ట్ర జనాభాలో 50 శాతం మంది మహిళలు వున్నారు.
- వారికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సాధికారత కల్పించడం ప్రధానమైన అంశం.
- అందుకోసమే వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది.
- ప్రభుత్వోద్యోగాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం జరిగింది.
- ప్రభుత్వం అందజేసే ఆస్తులన్నీ మహిళల పేరుపై ఇవ్వడం జరుగుతున్నది.

## మహిళల కోసం విజన్

- దారిద్ర్యరేఖకు (బిపిఎల్) దిగువన ఉన్న ప్రతి మహిళ డ్వాక్రా సభ్యురాలు కావాలి.
- ప్రస్తుతం డ్వాక్రా కింద 65.40 లక్షల మంది సభ్యులతో 4.75 లక్షల సంఘాలున్నాయి.
- మగవారు ఆడవారు సమానమనే భావన రావాలి.
- ఇదే కాకుండా
  - సాంఘిక, ఆర్థిక, రాజకీయ సాధికారత
  - విద్య
  - శిక్షణ
  - ఔత్సాహికతత్వం
  - ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసిన అవసరం ఉంది.





## రైతులు

- రాష్ట్రంలోని 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు.
- రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయం ఎంతో ముఖ్యమైన అంశం.
- మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రైతే వెన్నెముక.
- ప్రతి రైతు మంచి జీవనం సాగించాలన్నది ప్రభుత్వ ధ్యేయం.
- రైతుమిత్ర పథకం ప్రారంభించడం జరిగింది.

## ఉత్పాదకత

- దేశంలోనే అత్యధిక ఉత్పాదకతను సాధించాలనేది లక్ష్యం.
- ఇప్పుడు ప్రపంచం మొత్తంలోనే అత్యధిక స్థాయికి ఉత్పాదకతను పెంచాలనేది మన నూతన లక్ష్యం.
- వాల్యూ ఎడిషన్ పై ప్రత్యేక శ్రద్ధ.
  - ఆగ్రో ప్రాసెసింగ్.

### వ్యవసాయాభివృద్ధి

- వ్యవసాయ రంగంలో 4 శాతం అభివృద్ధి సాధించాలంటే, తోటల పెంపకం, పశు సంపద, చేపల పరిశ్రమలో 8 శాతం అభివృద్ధి సాధించవలసి ఉంటుంది.

  \- డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్




### అగ్రికల్చర్ ప్రాసెసింగ్

- ప్రస్తుతం కేవలం 7 శాతం మాత్రమే హార్టికల్చర్ ఉత్పత్తులు ప్రాసెసింగ్ చేయబడుతున్నాయి.
- అందుకోసం అగ్రికల్చర్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి.
- పోస్టు హార్వెస్టింగ్ టెక్నాలజీ
- వ్యవసాయ కూలీలలో నైపుణ్యత పెంచడం.

### వ్యవసాయంలో ప్రాధాన్యతాంశాలు

- పంటలు వేయడంలో శాస్త్రీయ దృక్పథం అవసరం.
- ఇన్‌పుట్స్
  - చౌకగా రుణాలు
  - విత్తనాలు
  - పురుగు మందులు, ఎరువులు.





- విస్తరణ సేవలు
  - భూసార పరీక్ష
- మార్కెటింగ్ మద్దతు
  - కనీస మద్దతు ధరలు
- ప్రాసెసింగ్‌తో వాల్యూఎడిషన్

### ఇతర ప్రాధాన్యతాంశాలు

- మత్స్య పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, పాడిపరిశ్రమ, మాంసం.
- పశు సంవర్ధన
  - కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రధమ స్థానం
  - పాడిపరిశ్రమ, మాంసం ఉత్పత్తిలో ప్రధమ స్థానం సాధించాలని పట్టుదల.

### అవకాశాలు ఎక్కువగా ఉండే అంశాలు

- ఫుడ్ పార్క్‌లు
- బయోటెక్నాలజీ పార్క్‌లు
- అగ్రి క్లినిక్‌లు
- అగ్రి బిజినెస్ సెంటర్లు
- అగ్రి ఎక్స్‌పోర్టు సెంటర్లు
- ఈ-కామర్సు

## నీరు

- ఇండియాలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణం 8.3%. అదేవిధంగా దేశ నీటి వనరులు 9.64% ఇక్కడ ఉన్నాయి.
- 2.75 లక్షల చదరపు కిలోమీటర్లలో 10,800 కోట్ల క్యూబిక్ మీటర్ల నీటి వనరులు
- రాష్ట్ర అభివృద్ధికి నీరు ఎంతో కీలకమైనది.

## నదులు

- ఆంధ్రప్రదేశ్‌లోని నదుల్లో ఏటా 2765 టి.ఎం.సి.ల నీరు ప్రవహిస్తుంది.
- అయితే మన అవసరం మాత్రం సంవత్సరానికి 3190 టి.ఎం.సి.లు వుంది.
- ఒక్క గోదావరి నుంచే 3000 టి.ఎం.సి.ల నీరు వృధాగా సముద్రంలోకి వెళుతోంది.
- ఈ నీటిని వెనుకబడిన ప్రాంతాల అవసరాలకు వినియోగించడం ఒక సవాలు. అదే కృష్ణ, పెన్నా పరీవాహక ప్రాంతాల్లో కేవలం 250 టి.ఎం.సి.లు మాత్రమే ఉన్నందున ఇలా చెయ్యడం కష్టసాధ్యం.
- పోలవరం ఇచ్ఛంపల్లి.

## నీటిపారుదల

- రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో నీటిపారుదల అభివృద్ధి
- ప్రతి నీటి చుక్క సద్వినియోగం
- నీరు-మీరు
- వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్
- రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడకుండా చూడటం.





## నీటి వినియోగం

- జల సంరక్షణ, వాటర్‌షెడ్ అభివృద్ధి, నీరు-మీరు.
- మైక్రో ఇరిగేషన్
  - ప్రపంచంలోని అతిపెద్ద మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైంది.
  - 22 జిల్లాల్లోని 901 మండలాల్లో 3 లక్షల హెక్టార్ల భూమిని ఈ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకురావడం జరిగింది.
- జన్యుపరంగా అభివృద్ధి పరచిన పంటలు
- వృధాగా పోతున్న జలాలను తిరిగి వినియోగించడం
- నీటి ఆడిటింగ్
- సమర్ధ నీటి వినియోగం
- కరువు నివారణ చర్యలు చేపట్టడం జరిగింది.

## 1996-2000 మధ్యకాలంలో అటవీ అభివృద్ధి

- వీటన్నింటితో బాటు పర్యావరణ సమతుల్యం కాపాడటం అత్యవసరం. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం అడవుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిచ్చింది.
- 1996లో రాష్ట్ర విస్తీర్ణంలో 16.94% ఉంటే అడవులు (జనసంచారంలేనివి) 20.50% పెరిగాయి.
- సాధారణ అడవులు 26.55% నుంచి 35.48%కు పెరిగాయి.
- అటవీ ప్రాంతంలో ఉండే ఖాళీ స్థలాలు 15.75% నుంచి 8.87% తగ్గాయి.

## అటవీ అభివృద్ధిలో భవిష్యత్ లక్ష్యాలు

- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో చెట్ల పెంపకం పై శ్రద్ధ తీసుకుని 90.75 లక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని చెట్ల నీడలోకి తీసుకురావాలనేది లక్ష్యం.

- కాగా ప్రస్తుతం 67.80 లక్షల హెక్టార్లలో చెట్లు ఉన్నట్లు అంచనా.
- మిగిలిన ప్రాంతం అంతా కూడా చెట్లు పెరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

## భవిష్యత్తులో గ్రామీణ ఆంధ్రప్రదేశ్

- మన జనాభాలో ఎక్కువ శాతం మంది నివసించే గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. ప్రతి గ్రామంలో....
  - అన్ని స్కూళ్లకు స్కూలు భవనాలు
  - రక్షిత మంచినీటి సరఫరా
  - దారిద్ర్యరేఖ దిగువన ఉన్న కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు
  - దారిద్ర్యరేఖ దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు
  - అన్ని గ్రామాలకు, అన్ని వాతావరణాలకు అనువైన రోడ్లు

## పెరుగుతున్న పట్టణీకరణ

- పట్టణ ప్రాంతాలలో నివసించే వారి సంఖ్య ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ పెరుగుతున్నది.
- 2000 సంవత్సరంలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో దాదాపు 47% మంది, అంటే 2.8 బిలియన్ల మంది, పట్టణ ప్రాంతాలలోనే వుంటున్నారు.
- ఇదేవిధంగా పట్టణ ప్రాంతాలలోని జనాభా పెరుగుతూ పోతే 2030 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో దాదాపు 60% మంది పట్టణాలలోనే నివశిస్తున్నారని అంచనా వేస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే పట్టణాలలో ఇప్పుడున్న జనాభా 2020 నాటికి రెట్టింపు అవుతుంది.








## పట్టణ విభాగం విజన్

"ఆంధ్రప్రదేశ్‌లోని నగరాలు / పట్టణాలు భౌతికంగా చక్కని ప్రణాళికతో, ఆర్థిక ఉత్పాదకత కలిగి, పర్యావరణ సమతుల్యంతో, సాంస్కృతిక స్పందనలతో, ప్రజల మధ్య పరస్పర అవగాహనతో, సురక్షితమైన పరిస్థితులతో, చక్కని యాజమాన్య నిర్వహణ, సఖ్యతతో వుండాలి. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలు కూడా ఉండాలి".

## పట్టణాల భవిష్యత్తు

- రాష్ట్రంలో మురికివాడలు లేని పట్టణాల ఏర్పాటు.
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అన్ని కుటుంబాలకు ఇళ్లు
- కాలుష్యం లేని నగరాలు
- అన్ని నగరాలకు రక్షిత మంచినీరు
  - ప్రస్తుత స్థాపిత సామర్థ్యం 1300 రోజుకు మిలియన్ లీటర్లు

- 2008 నాటికి అవసరమైన నీరు రోజుకు 1980 మిలియన్ లీటర్లు

- ◆ అధునాతన పారిశుద్ధ్య వ్యవస్థ
- ◆ విద్యుద్దీపాలతో వెలుగు పంచే నగరాలు
- ◆ క్లీన్ అండ్ గ్రీన్ నగరాలు

## స్థానిక సంస్థలు

- ◆ స్థానిక సంస్థలను బలోపేతం చెయ్యడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యోద్దేశ్యం. అందులో భాగంగానే రాజ్యాంగంలోని 11వ షెడ్యూలులో నిర్దేశించిన 29 కార్యకలాపాలను గ్రామీణ స్థానిక సంస్థలకు బదలాయించడం జరిగింది.
- ◆ ఇక పట్టణ స్థానిక సంస్థల విషయానికి వస్తే రాజ్యాంగంలోని 12వ షెడ్యూలులో నిర్దేశించిన అన్ని 18 కార్యకలాపాలను అప్పగించడం జరిగింది.
- ◆ మంచి ప్రణాళిక సమన్వయం కోసం
  - జిల్లా ప్రణాళికా సంఘాల ఏర్పాటు
  - మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీల ఏర్పాటు
- ◆ అన్ని స్థానిక సమస్యలను గ్రామ సభలే పరిష్కరించే అధికారం.

## పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానం


- ◆ మౌలిక సదుపాయాల అభివృద్ధి
- ◆ అనితర సాధ్యమైన నైపుణ్యం గల నిపుణుల బృందాల రూపకల్పన.
- ◆ అధికారుల పెత్తనం తగ్గింపు, వ్యవహారాల సరళతరం.
- ◆ ఆన్‌లైన్ క్లియరెన్సులు, అనుమతులు.





## చిన్న మధ్యతరహా ప్రోత్సాహక సంస్థలు

| దేశం | మొత్తం సంస్థల్లో చిన్న, మధ్యతరహా సంస్థల శాతం | మొత్తం సంస్థలతో పోలిస్తే చిన్న, మధ్యతరహా సంస్థల్లోని ఉద్యోగుల |
|---|---|---|
| శాతం | | |
| కెనడా | 98.0 | 94.0 |
| తైవాన్ | 97.8 | 78.4 |
| జపాన్ | 98.8 | 77.6 |
| ఇండియా | 99.7 | 73.59 |



## ఇంధనం

- విద్యుత్ రంగంలో అదనపు సామర్థ్యం కోసం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టడం
- ప్రస్తుతమున్న వ్యవస్థ లోపాలను 26.13% నుంచి ఇంకా తగ్గించడం.
- అధునాతన సామాగ్రి, ఆటోమేషన్ వినియోగం.
- సరసమైన ధరలకు మంచి క్వాలిటీ విద్యుత్ సరఫరా.

## సాంప్రదాయేతర ఇంధనం

- బయోమాస్
- ఇథనాల్
- జతోపా


## రోడ్లు

- ఎక్కువ వాహన సాంద్రత కలిగిన రోడ్లలో ఆధునీకరించడం.
    - స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు కింద 1000 కి.మీ.లు
    - నార్త్ సౌత్ కారిడార్ కింద 700 కి.మీ
    - జాతీయ రహదారులుగా అభివృద్ధి పరచేందుకు 5,100 కి.మీ. రాష్ట్ర రహదారులు ప్రతిపాదన.
- గ్రామాలలో అన్ని వాతావరణాలకు తట్టుకోగలిగిన రోడ్లు.







## భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

- "అల్ట్రా బ్రాడ్ బ్యాండ్-గిగాబైట్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్" వినియోగం
- బ్రాడ్ బ్రాండ్ వైర్‌లెస్ కోసం 802.16 జి. టెక్నాలజీ వినియోగం
- వైర్‌లెస్‌తో W1-F1, మెట్రోపాలిటన్ ఏరియా నెట్‌వర్క్‌లను రూపొందించడం.
- ఏక మొత్తంలో ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ కొనుగోలు
  - విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రీసెర్చ్ సంస్థలకు ఉచితం.

## ఓడరేవులు

- కృష్ణపట్నం, వాడరేవు, కాకినాడ, గంగవరం పోర్టుల ప్రయివేటీకరణ.
- మరిన్ని ఓడరేవుల ప్రయివేటీకరణ.
- రేవుల నుంచి సరకు త్వరగా తీసివేయడానికి మల్టీమోడల్ సిస్టమ్ ఆఫ్ లాజిస్టిక్స్

### భవిష్యత్తులో ఓడరేవులు

- 200, 000 డిడబ్ల్యుటి షిప్‌ల మడి ఇనుము హేండిల్ చేసేందుకు వీలుగా కృష్ణపట్నం అభివృద్ధి.
- ఓడరేవు రేవును సరకు రవాణాతో బాటు షిప్ బ్రేకింగ్‌కు ప్రత్యేక రేవుగా రూపొందించడం.
- రూ.2,000 కోట్లతో గంగవరం రేవును ప్రపంచ స్థాయి బహుళ ప్రయాణ రేవుగా రూపొందించడం.
- క్యాప్టివ్ రేవులు
  - ఓఎన్‌జిసికి చెందిన 25 లక్షల టన్నుల/వార్షిక క్రూడ్ ఆయిల్‌ను హేండిల్ చేసే విధంగా రవ్వ రేవును అభివృద్ధి పరచడం జరుగుతుంది.





## విమానాశ్రయాలు

- ప్రస్తుతం బేగంపేట్ విమానాశ్రయంలో 20 లక్షల మంది ప్రయాణీకులు వచ్చిపోతున్నారు.
  - సింగపూర్ 2.80 కోట్లు
  - కౌలాలంపూర్ 1.63 కోట్లు
  - దుబాయ్ 1.60 కోట్లు
- నూతన ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
  - 2010 నాటికి ఒక కోటి మందిని
  - 2020 నాటికి రెండు కోట్ల మందిని హేండిల్ చేయగలుగుతుంది.

### విమానాశ్రయాల అభివృద్ధి

- విశాఖపట్నం
  - ప్రస్తుతమున్న విమానాశ్రయాన్ని 10,000 అడుగుల కొత్త రన్‌వే, కొత్త టర్మినల్ బిల్డింగ్, ఎయిర్ బ్రిడ్జిలు, రాత్రివేళ విమానాల రాకపోకల సౌకర్యాలతో ఆధునీకరించడం జరిగింది.
- ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాల పటిష్టీకరణ.
  - తిరుపతి రూ.18 కోట్లు
  - రాజమండ్రి రూ.9 కోట్లు
  - విజయవాడ రూ.8 కోట్లు
  - ప్రయివేటు రంగంలో పుట్టపర్తి విమానాశ్రయం.

## వనరుల కొదవలేని రాష్ట్రం

- బొగ్గు
- సున్నపురాయి
- సహజ వాయువు
- 1000 కిలోమీటర్ల తీరప్రాంతం
- గోదావరి జలాలు

## పెట్టుబడి దారుల గమ్యంగా మన రాష్ట్ర స్థానం (బిజినెస్ టుడే)

- బిజినెస్ టుడే అంచనాల ప్రకారం 1995 - 22వ ర్యాంకు, 1997-5వ ర్యాంకు, 1999-3వ ర్యాంకు, 2003- 2వ ర్యాంకును మన రాష్ట్రం సాధించింది. ప్రథమ స్థానం సాధించాలనేది మన ప్రభుత్వ ఉద్దేశ్యం.

**పెట్టుబడులలో రాష్ట్ర ర్యాంక్ (బిజినెస్ టుడే)**

- 1995 - 22 ర్యాంక్
- 1997 - 5 ర్యాంక్
- 1999 - 3 ర్యాంక్
- 2000 - 2 ర్యాంక్

(1వ ర్యాంక్ సాధించడం లక్ష్యం)





## సర్వీసు సెక్టారు

- పర్యాటక రంగం
- వ్యాపారం
- వాణిజ్యం
- బ్యాంకింగ్ రుణం
- రియల్ ఎస్టేట్
- నిర్మాణ రంగం
- చిల్లర వ్యాపారం

**ఉపాధి అవకాశాలు - జి.డి.పి. టూరిజం పాత్ర**

| ప్రాంతం / దేశం | జి.డి.పి. (బిలియన్ అమెరికన్ డాలర్లు) | మొత్తం జి.డి.పి.లో శాతం |
|---|---|---|
| ప్రపంచం | 3,526.90 | 10.20 |
| చైనా | 141.40 | 10.30 |
| మలేషియా | 12.30 | 12.20 |
| థాయ్‌లాండ్ | 16.00 | 11.80 |
| ఇండోనేషియా | 19.30 | 9.80 |
| సింగపూర్ | 9.10 | 9.80 |
| దక్షిణాసియా | 32.00 | 4.80 |
| శ్రీలంక | 1.39 | 8.36 |
| ఇండియా | 25.30 | 4.80 |
| ఆంధ్రప్రదేశ్ | 0.20 | 6.37 |

## పర్యాటక రంగ విజన్

- హోటళ్లు, విమానాశ్రయాలు, టూరిజం సర్క్యూట్‌లు లాంటి పర్యాటక రంగం మౌలిక సదుపాయాల అభివృద్ధి.
- పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన నైపుణ్యత.

## యువత

- ఔత్సాహిక తత్వాన్ని పెంపొందించడం (సి.ఎం.ఇ.వై)
- నూతన నైపుణ్యతను పెంచుకోవడం
- రుణాన్ని ఏర్పాటు చెయ్యడం
- కొత్త ఆలోచనలు రాకపోవటం ఒక్కటే అడ్డంకి
- సి.ఎం.ఇ.వై. లబ్దిదారులలో కోటి టర్నోవర్ దాటిన బృందాలు ఉన్నాయి.
    - నిజామాబాద్ జిల్లా, రూ.30 లక్షలు రోజుకు రూ.30,000.

## YES సదస్సు


- హైదరాబాద్‌లో ప్రాంతీయ యువజన ఉపాధి సదస్సు (YES) నిర్వహించడం జరిగింది.
- 10 యు.ఎన్. ఏజెన్సీలతో సహా 44 దేశాలు పాల్గొన్నాయి.
- ఉపాధికల్పన పై దృష్టి సారించేందుకు అంతర్జాతీయ YES అకాడమీని హైదరాబాద్‌లో ఏర్పాటు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు దిశా నిర్దేశం

- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ వారికి దిశా నిర్దేశం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది.








## శాంతి - సౌభాగ్యం

- శాంతి భద్రతలు లేనిదే అభివృద్ధి సాధ్యం కాదు.
- ప్రజలు చివరకు శాంతినే కోరుకుంటారు.

## విజన్

- పౌరులతో సన్నిహితంగా ఉండే పోలీసు బలగాలు
- నేరాల పరిశీలనకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల అదుపునకు పటిష్టమైన చర్యలు
- ముఠాతత్వం, మతతత్వం, తీవ్రవాదం నిర్మూలన.
- బలహీన వర్గాలకు, మహిళలకు రక్షణ.

## ప్రజల భాగస్వామ్యం

- స్వయం సహాయ సంఘాలు
  - డ్వాక్రా, నీటి వినియోగదారుల సంఘాలు, వనసంరక్షణ సమితులు, రైతుమిత్ర గ్రూపులు, విద్యా కమిటీలు, తల్లుల కమిటీలు.
- ప్రజా కార్యక్రమాలు
  - ప్రజల వద్దకు పాలన
  - శ్రమదానం
  - జన్మభూమి
  - అక్షర సంక్రాంతి
  - చదువుల పండుగ
  - పచ్చదనం పరిశుభ్రం

## సంస్కరణలు

- సంస్కరణలు అంటే సుపరిపాలన అని అర్థం.
- సంస్కరణలు అన్ని రంగాలలో విస్తరించాయి.
  - ఆర్థిక సంస్కరణలు
  - పరిపాలనా సంస్కరణలు
  - ప్రభుత్వ రంగ సంస్కరణలు
  - కార్మిక సంస్కరణలు
  - న్యాయ సంస్కరణలు
  - రాజకీయ సంస్కరణలు







## సుపరిపాలన

- పరిపాలనా సంస్కరణలు
  - సింపుల్, మోరల్, ఎకౌంటబుల్, రెస్పాన్సివ్, ట్రాన్సపరెంట్ (స్మార్ట్) ప్రభుత్వం.
  - ప్రభుత్వ సిబ్బందికి పౌరులకు మధ్య ముఖాముఖిని సాధ్యమైనంత మేరకు తగ్గించడం.
- అవినీతిని సమర్థంగా ఎదుర్కోవడం.
- అన్ని ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్ పైనే లభ్యం.
- ప్రభుత్వ అధికారులందరికీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో శిక్షణ.
- ప్రభుత్వంలో అధునాతన సి.ఆర్ఎం. టెక్నాలజీ వినియోగించడం ద్వారా పౌరులకు తక్షణమే స్పందన అందించడం.
- సరళతరమైన ప్రభుత్వ అంచనాలు
- ఔత్సాహిక పరిశ్రమలాగా ప్రభుత్వ నిర్వహణ.










## అవినీతి నిర్మూలన

- ప్రభుత్వ అధికారుల జీతభత్యాల పెంపు.
- సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం.
  - ఈ-ప్రొక్యూర్‌మెంట్
- అవాంఛనీయ ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకోవడం.

### అవినీతి నిర్మూలనకు చట్టపరమైన చర్యలు

- అవినీతి నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలురకాల చర్యలను తీసుకుంటున్నది. ఈ చర్యలలో భాగంగా అవినీతికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల స్వాధీనానికి అవినీతి ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల స్వాధీన బిల్లు - 2003ను తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ బిల్లు 2003, ఆంధ్రప్రదేశ్ పెర్ఫార్మెన్స్ ఎకౌంటబులిటీ బిల్లు - 2003లను తీసుకురావడం జరిగింది.

## నాయకత్వం

- వీటన్నింటినీ సాధించాలంటే సమర్థమైన, అంకితభావం వున్న నాయకుల బృందం అవసరమౌతుంది.
- అందువల్ల అన్ని యూనివర్సిటీలు, కాలేజీలలో, స్కూళ్లలో నాయకత్వ లక్షణాలను పెంచే కోర్సులను ఏర్పాటు చేయాల్సి వుంది.
- ఉన్నతమైన వృత్తుల వారిని రాజకీయాలలోకి ఆహ్వానించడం.

### నాయకత్వ లక్షణాలకు ఉదాహరణలు

"నా జీవితమే నా సందేశం"

- మహాత్మాగాంధీ.

- కష్టపడి పని చెయ్యడం, నిజాయితీ, సమయపాలన, క్రమశిక్షణ.

- బలహీనతలు లేకపోవడం.
- ఆర్భాటాలు, దండలు, సన్మానాలు, విందు భోజనాలకు దూరంగా ఉండటం.
- రాష్ట్ర ప్రజలకు అంకితభావంతో సేవ చేయడం.

## అవరోధాలు

ఇవన్నీ సాధించేందుకు ఎన్నో అడ్డంకులు ఎదురవుతున్నాయి.

- ఆర్థిక పరమైన అడ్డంకులు
- ప్రకృతి వైపరీత్యాలు
  - కరువులు, తుపానులు, వరదలు
- శాంతి భద్రతలు
  - మతతత్వం
  - ముఠాతత్వం
  - తీవ్రవాదం
- ప్రతిపక్షం
  - నిర్మాణాత్మక ప్రతిపక్షం కాకపోవడం

    ఉదాహరణ : హైటెక్ సిటీని అడ్డుకోవడం
  - నిరాధారమైన ఆరోపణలు చేయడం
  - విద్యుత్‌పై ఆందోళన చేయడం.
- అధికార యంత్రాంగం
  - క్లిష్టమైన నిబంధనలు





  - విస్తృతమైన అంచెలు
  - అవినీతి
- మీడియా
  - వ్యతిరేక వార్తలపై ప్రత్యేక శ్రద్ధ.
- వీటన్నింటిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అంతేకాకుండా వీటిని అధిగమిస్తామనే నమ్మకం కూడా ఉంది.

## విభజించే రాజకీయాలు


- మనిషి ఫలానా కులంలో పుట్టడం అనేది యాదృచ్ఛికం. అలానే మతం కూడా.
- అలాంటి విషయాలపై విభేదాలు సృష్టించే విధంగా రాజకీయ నాయకులు ప్రవర్తిస్తున్నారు.
- అవాంఛనీయ శక్తులు కులం, మతం, ప్రాంతాలపై ప్రజలను రెచ్చగొడుతున్నాయి.
- అలా కాకుండా ఒకరికొకరు తోడుగా ఉంటే ఇలాంటి సమస్యలు తలెత్తవు.
- శాంతి సౌభ్రాతృత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమౌతుంది.

## మారుతున్న కాలం

- గతంలో మన దేశానికి ఏ ముఖ్య అతిథి వచ్చినా మన రాష్ట్రానికి వచ్చే వారు కాదు.
- అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితి కాదు. మన దేశానికి వచ్చిన ప్రతి అతిథి మన రాష్ట్రానికి వస్తున్నారు.

  ఉదా : బిల్‌క్లింటన్, కోఫీ అన్నన్, టోనీబ్లెయిర్, మహతీర్ మహమ్మద్, గోచోటంగ్, లీపింగ్, బిల్‌గేట్స్, క్రెయిడ్ బ్యారెట్, ఉల్ఫెన్సన్.










## జీవిత సారాంశం


- సార్థకమైన జీవితం అంటే అర్థవంతమైన కార్యక్రమాలు చెయ్యడం.
- మన భవిష్యత్తుకు, సమాజానికి ఏదైనా చెయ్యడం.
- మనం జీవించి ఉన్న కాలంలో సమాజానికి ఏదైనా చేసి మంచితనాన్ని సాధించాలి.

◆◆◆




విజయపథం


కార్యాచరణ లేని విజన్ ఓ పగటికల
విజన్ లేని కార్యాచరణ కేవలం కాలక్షేపం
విజన్‌తో కార్యాచరణ ప్రపంచాన్నే మార్చేస్తుంది
- జోల్ బేకర్